బస్సుసర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మక్తల్, జూలై 15: మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండలం ఓబులాపూర్, మొగ్దుమ్‌పురం మీదుగా పేటకు మక్తల్ బస్టాండ్‌లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి డిపో మేనేజర్‌తో కలిసి బస్సు సర్వీసును ప్రారంభించారు. అనంతరం సర్వనుంచి నాగిరెడ్డిపల్లి, యాంకిని కలుపుతూ ఆత్మకూరు నుంచి అమరచింత, నాగల్‌కడ్మూర్, నాగిరెడ్డిపల్లి, నర్వ మీదుగా రాయికోడ్ బస్సును ప్రారంభించారు.

కార్యక్రమంలో డీఈసతీశ్‌కుమార్, ఏఈమోహన్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 15: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందజేసిన 55 అర్జీలను అధికారులతో కలిసి ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలుసమస్యలపై వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌వో రవికుమార్, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానవాళి మనుగడకు పాటుపడాలి

- ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, జూలై 15: మహబూబ్‌నగర్‌లోని పాలమూరు విశ్వవిద్యాలయంలో సోమవారం ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ నాలుగో సెమిస్టర్ చదివే విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీయూ ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, ముఖ్యవక్తగా ప్రొ.చలపతి, ప్రొ నరేశ్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం రిజిస్ట్రార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్‌లో నూతన పోకడలు గమనిస్తూ మానవాళి మనుగడ సజావుకోసం ఎంబీఏ విద్యార్థులు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో చలపతి, పీయూ కోఆర్డినేటర్ డా.అర్జున్‌కుమార్, నాగసుధ, అరుంధతిరెడ్డి, జావేద్, విజయ్ రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.212 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, BR. Mahabubnagar. ... Disputant
And
K. Rohith Kumar Goud and others ...Opponents
To **NOTICE**
1) K. Rohith Kumar Goud S/o K. Agaiah Goud, aged: 21 years, Occ: Pro. Saritha Chiken Center, at Jedcherla (V&M), Mahabubnagar (D), R/o H.No. 2-10/A, Konded(V), Pedda Adirala (P), Jedcherla (M), Mahabubnagar.
2) K. Agaiah S/o K. jangaiah, aged 47 years, Occ: Kamati/LGS Attender O/o Govt B.C. Boys Hostel, Mosapet (V&M), Mahabubnagar (D) R/o H.No. 2-10/A, Konded(V), Pedda Adirala(P), Jedcherla(M), Mahabubnagar
3) A. Yadaiah S/o A. Narsimulu, aged 47 years, Occ: Hostel Welfare Officer, O/o Govt B.C. Boys Hostel, Mosapet (V&M), Mahabubnagar (D), R/o H.No. 5-226/11/EE, Venkateshwara Colony, Jedcherla (V&M), Mahabubnagar (D).
4) K. Nagaraju S/o K. Kurumaiah, aged 47 years, Occ: Kamati/LGS Attender O/o Govt B.C. Boys Hostel, Mosapet (V&M), Mahabubnagar (D), R/o H.No. 5-10, Mosapet (V), Addakal(M), Mahabubnagar (D)
5) G.Pandu Kumar S/o Gopal, aged 36 years, Occ: Kamati/LGS Attender, O/o Govt B.C. Boys Hostel, Vennacha(V&M), Mahabubnagar (D), R/o H.No. 4-108, Ponnajal(V), Addakal (M), Mahabubnagar (D).
....**Opponents No. 1 to 5**
Claim for Recovery of Rs. **8,46,249/-** (Rupees. Eight Lakhs Forty Six Thousand Two Hundred and Forty Nine Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ఫర్టిలైజర్ దుకాణాల్లో ముమ్మర తనిఖీలు

భూత్పూర్, జూలై 15 : పట్టణ పరిధిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం ముమ్మరంగా తనిఖీలను నిర్వహించినట్లు జడ్చర్ల ఏవో గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలతో పాటు విండో కార్యాలయంలో స్టాక్‌బోర్డుల ను, స్టాక్ వివరాలను పరిశీలించినట్లు ఆ యన తెలిపారు. కార్యక్రమంలో ఏవో సిద్దార్థ్, సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్, ఏఎస్సైలు కృష్ణయ్య పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జూలై15: రైతులకు ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ హెచ్చరించారు. సోమవారం ఊట్కూర్, ఎడవెల్లి, అవుసలోనిపల్లిలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. రైతులకు ఎంపీఆర్‌పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే ఉపేక్షించబోమన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు విధిగా రశీదు పొందాలన్నారు. కార్యక్రమంలో గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	AP04TU-2042	GM TAVERA-P	2012
2.	TS31A-7327	MAHINDRA 475 DI	2018
3.	TS06EH-1882	JOHN DEERE 5055 E	2014

పై వాహనములు తేదీ: 16-07-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 | Ziauddin Mohd 9949237303

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.211 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
B. Rajashekar and others ... Opponents
To **NOTICE**
1) B. Rajashekar, S/o B. Krishnaiah, Aged 53 years, Occ: Business, R/o H.No.4-6-50/2, Kisanagar, Mahabubnagar town & Dist.
2) M. Theji Babu S/o M. Subbaiah, Aged 43 years, Occ: Dy.Executive Engineer, O/o Dy. Executive Engineer, ME Intra Sub-division, Devarkadra (V&M), Mahabubangar (D), R/o H.No.11-22, Agraharam, Thimmanayanipalle, Suraiahgiripalk, Chittur Dist. A.P.
3) Mohd Wahid Ali, S/o Mohd Mahbub Ali, Aged: 57 years, Occ: Senior Driver, O/o Dy. Executive Engineer, RWS&S, Mahabubnagar (M&D), R/o H.No.7-1-38, New Prem Nagar, Mahabubnagar (M&D).
4) M. Anitha W/o G. Damodar Rao, Aged: 49 years, Occ: Junior Asst., O/o Sub-Ero/MBNR (R), T.S.S.P.D.C.L., Mahabubnagar Town& Dist., R/o H.No.4-5-52/A, Badlageri, Mahabubnagar Town & Dist.,
5) B. Anitha W/o B. Rajashekar, Aged:42 years, Occ: Business, R/o H.No.4-6-50/2, Kisan nagar, Mahabubnagar town & Dist. **Opponents**
Claim for Recovery of Rs.11,32,025/- (Rupees Elaven Lakhs Thirty Two Thousand and Twenty Five only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.176 of 2022
Between
SHRIRAM RAGHAVENDRA CHITS (P) LTD., BR. Mahabubnagar through Manger & Authorised signatory Sri K. Ramakrishna, S/o K. Ramulu, aged 38 years, R/o Mahabubnagar ... **Disputant/ Claimant**
And
Syed Taquiddin and others ... **Opponents**
To **NOTICE**
1) Syed Taquiddin, S/o Mubashiruddin, aged 45 years, Occ: Tours and Travels at Shamshabad, R/o H.No.3-3-21/2, Madina Masjed (Syed House), Mahabubnagar town & Dist.
2) Md. Abdul Rahaman, S/o Md. Abdul Khadir, aged 40 years, Occ: Postal Asst., at Postal Head Office, Gadwal town, R/o H.No. 6-5-50/H/4/B, Habeebnagar, (Akbar Masjid), Mahabubnagar town & Dist.,
3) Md. Abdul Khadir, S/o Md. Kutubuddin Ahmed, aged 42 years, Occ: Sr. Asst., Primary Health Centre, Thippadampally of Wanaparthy Dist., R/o H.No. 3-3-5/15, Madina Masjid, Mahabubnagar town & Dist.
4) Meer Galib Ali, S/o Meer Ata Ali, aged 36 years, Occ: Sr. Asst., Primary Health Centre at Bhoothpur Vg. & Mdl., Mahabubnagar Dist, R/o H.No.3-3-5/1/A, Madina Masjid, Mahabubnagar town & Dist.
5) Md. Ilyas, S/o Md. Sultan, aged 36 years, Occ: M/s Deccan Tour &Travels, Mahabubnagar, R/o H.No. 1-2-30/I/1, Boyapallygate, Mahabubnagar town & Dist.
6) Syed Akbar Siddiqui, S/o Syed Samiuddin, aged 37 years, Occ: S.S. Mobiles, Tayyabnagar, Mahabubnagar, R/o H.No. 5-4-85/7/D, Tayyabnagar, Mahabubnagar town & Dist.
7) Md. Hameed, S/o Md. Sarwar, aged 37 years, Occ: Sr. Mechanic No.152343, RTC Bus depot, Mahabubnagar, R/o H.No.3-4-22, Madina Masjid, Mahabubnagar town & Dist.
OPPONENTS 1 to 7
Claim for Recovery of Rs. 17,54,800/- (Rupees Seventeen Lakhs fifty four thousands eight hundred only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

- నారాయణపేటలో అంగన్‌వాడీల డిమాండ్

నారాయణపేట, జూలై 15: అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్‌పార్క్ నుంచి సీవీఆర్ బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించి బంగ్లా ఎదుట నిరసన చేపట్టారు. అక్కడ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి లేకపోవడంతో పీఏ మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.1లక్ష ఇవ్వాలని, వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా అంగన్‌వాడీ పట్ల కక్షపూరితంగా పాత జీవో 10ని తీసుకువచ్చి అతి తక్కువ డబ్బులు చెల్లించి 65ఏండ్లు దాటిన వారంతా జూలై 1నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే 19న శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, నాయకులు చంద్రకళ, అనిత, నాగజ్యోతి, వసంత, రాణి, శారద పాల్గొన్నారు.

నారాయణపేటలో సీవీఆర్ బంగ్లా ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

మక్తల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట వర్షంలో నిరసన చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు

మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

మక్తల్, జూలై 15: తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను అంగన్‌వాడీలు ముట్టడించారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాల అంగన్‌వాడీ టీచర్లు మక్తల్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నుంచి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం చేరుకుని నిరసనకు దిగారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అందజేశారు.

కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షు డు వెంకట్రాంరెడ్డి గోవిందరాజ్, అంగన్‌వాటీ టీచర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో నిరుద్యోగుల ఉద్యమాన్ని ఆపలేరు

మక్తల్‌లో నిరుద్యోగులను అరెస్టు చేసిన పోలీసులు

మక్తల్, జూలై 15: నిరుద్యోగుల ఉద్యమాన్ని అరెస్టులతో ఆపలేరని రామలింగం అన్నారు. డీఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్‌చేస్తూ సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. వారిలో సాగర్, నరసింహ, మహేందర్, శ్రీను, బాల్రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ ఉన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జూలై 15: విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఏబీవీపీ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని ఏబీవీపీ జిల్లా నాయకుడు అరుణ్ ఆరోపించారు. సోమవారం పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మద్దూర్‌లో..

మద్దూర్ (కొత్తపల్లి), జూలై 15: మద్దూర్‌లోని నిరుద్యోగులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. వివిధ సంఘాల నాయకులను ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, బీఆర్ఎస్‌వీ నాయ కులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, జూలై 15: బీఆర్ఎస్‌వీ విద్యార్థి సంఘాల నా యకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని టీఆర్ఎస్వీ నర్వ మండల మాజీ యూత్ అధ్యక్షుడు జనార్దన్ అన్నారు. సచివాలయం ముట్టడికి వెళ్తున్న నాయకులను నర్వ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో ప్రవీణ్, అంజి ఉన్నారు.

ఊట్కూర్‌లో పోలీసుల నిర్బంధంలో నాయకుడు

మద్దూర్‌లో విద్యార్థులను పోలీస్‌స్టేషన్‌కు తరలించిన దృశ్యం

వీడని ముసురు

దేవరకద్రలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిలిచిన వర్షం నీరు

దేవరకద్ర, జూలై 15 : నియోజకవర్గంలో ముసురు వర్షం వీడటం లేదు. రెండు రోజుల నుంచి ముసురు వర్షం తగ్గడం లేదు. జిల్లా వాప్తంగా బుధవారం వరకు భారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో గ్రామాల్లో పాతఇండ్లు ఏమైన ఉంటే ఖాళీచేయాలని కోరుతున్నారు. ముసురు వర్షం కురుస్తుండటంతో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు క్రమేపి జకకళ సంతరించుకొంటున్నాయి. ఆదివారం రాత్రి మండలంలో 20.2 మి.మీ, వర్షపాతం నమోదైనట్లు తాసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రోడ్డు జలమయమైంది. పంచాయతీ అధికారులు జేసీబీతో నీటి నిల్వను తొలగించారు.

ఊట్కూర్‌లో కూలిన మట్టి మిద్దె పైకప్పు

కూలిన మట్టిమిద్దె పైకప్పు..తప్పిన ప్రాణాపాయం

ఊట్కూర్, జూలై15: మండలంలో రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మట్టి మిద్దె పైకప్పు కూలింది. బాధిత కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. స్థానిక పాతపేటలో నివాసం ఉంటున్న నదులాపురం నర్సింహ కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి భోజనానంతరం రేకులషెడ్డులో నిద్రపోయారు. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పక్కనే ఉన్న మిట్టి మిద్దె పైకప్పు సగం కూలిపడింది. దీంతో బియ్యం, పప్పు దినుసులు మట్టి కింద ఉండిపోయాయి. ప్రాణాపాయం తప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. రూ.20 వేల వరకు నష్టం వాటిల్లిందన్నారు.

హోటల్‌పై ఫిర్యాదు

చికెన్ ముక్కపై పురుగు

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 15: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ హోటల్‌పై వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సభ్యులు ఫుడ్ ఇన్స్‌పెక్టర్ కంప్లైంట్ చేశారు. సోమవారం మధ్యాహ్నం కన్స్యూమర్ రైట్స్ సభ్యులు ఓ హోటల్‌లో భోజనం చేస్తుండగా, అందులో చనిపోయిన పురుగు కనిపించింది. వెంటనే హోటల్ యజమానికి ఆహార పదార్థాల్లో చనిపోయిన పురుగు చూపించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి పంపించారని సభ్యులు తెలిపారు. ప్రతి రోజూ కుళ్లినఆహారం తిని ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రతిరోజూ తనిఖీలు చేపట్టాని కోరారు.

దవఖానాకు బెంచీల వితరణ

జడ్చర్లటౌన్, జూలై15 : మున్సిపాలిటీ పరిధిలోని వంద పడకల సర్కారు దవాఖానాలో రోగుల సౌకర్యార్థం అమ్మసేవా సమితి ఆధ్వర్యంలో 6 బెంచీలను అందజేశారు. అమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం సర్కారు దవాఖానాలో 6 బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సోమశేఖర్ పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ

నవాబ్‌పేట, జూలై15: మండలంలోని రుక్కంపల్లి పాఠశాల విద్యార్థులకు ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బ్యాగులుపంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజవర్ధన్, సువర్ణలత, హెచ్ఎం శ్రీకళ, పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ వితరణ

ధన్వాడ, జూలై 15: మండల కేంద్రంలోని యూపీఎస్ పాఠశాలకు మాజీ ఉప సర్పంచ్ ఉసు నర్సప్ప జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఉసు రవికుమార్ సోమవారం టీవీని వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేశ్, విజయలక్ష్మి బదిలీ సందర్భంగా పాఠశాలకు టీవీని ఇస్తున్నట్లు తెలిపారు.

చిన్నపిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి

మహ్మదాబాద్, జూలై 15: రెండున్నరేండ్ల చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చేర్పించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ మల్లమ్మ తెలిపారు. అమ్మమాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సోమవారం ప్రారంభించారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

జాజాపూర్‌లో పీర్లను ఊరేగిస్తున్న ఖాశీంసాహెబ్

మరికల్‌లో మౌలాలి సవారీ నిర్వహిస్తున్న దృశ్యం

మరికల్, జూలై 15: మండల కేంద్రంలో పీర్ల సవారీ సోమవారం ఘనంగా నిర్వహించారు. మౌలాలి(గువ్వల బుగ్గన్న) పీరు సవారీతోపాటు పీర్లను గజ్జలమ్మగడ్డ నుంచి ఊరేగింపుగా నిర్వహించి హరిజన్‌వాడ, హన్మాన్‌వాడ, పటేల్‌రోడ్డు మీదుగా ఉత్సవాలు నిర్వహించారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూలై 15: మండల కేంద్రంలోని ఖాసీం సాబ్ పీర్ల సవారీ ఘనంగా నిర్వహించారు. చిన్న కసీంసాబ్, పెద్ద కసీంసాబ్ పీర్ల సవారీని నిర్వహిస్తున్న గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బొడ్డెమ్మ వేస్తూ సంబురాలు నిర్వహించారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జూలై 15: మండలంలో సోమవారం పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బాలానగర్‌తో పాటు, మండలంలోని నేరళ్లపల్లి, పెద్దాయపల్లి, మోతీగణపూర్, ఉడిత్యాల, హేమాజిపూర్ తదితర గ్రామాల్లోని పీర్లను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), జులై 15 : కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు పలుగ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మొహర్రం కొనసాగుతున్నాయి. కౌకుంట్లలో ఆదివారం భక్తులు పీర్లకు ఫాతేహాలు సమర్పించారు.

ఘనంగా ఖాశీంసాబ్ సవారీ

నారాయణపేటరూరల్, జూలై 15: మండల పరిధిలోని జాజాపూర్‌లో ఆదివారం రాత్రి ఖాశీంసాబ్ సవారీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కందూర్లుచేసి మొక్కులు చెల్లించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నారాయణపేట టౌన్, జూలై 15: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం యాద్గీర్ రోడ్డులోని మున్సిపల్ స్థలంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండివేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిలర్ మహేశ్, నాయకులు చంద్రకాంత్, కార్తీక్, ఆర్పీలు సౌభాగ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

మహ్మదాబాద్, జూలై 15: గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించుకోవాలని ఎంపీడీవో దేవన్న తెలిపారు. సోమవారం నంచర్ల, దేశాయిపల్లి, అన్నారెడ్డిపల్లిలో వనమహోత్సవంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో హరిచంద్రుడు, టీఏ అంజి, పంచాయతీ కార్యదర్శులు, హెచ్ఎంలు ఉపాధ్యాయులు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పేటలో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మహిళల పేరుమీదే ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 15: ప్రజలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుతోనే మంజూరు చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో 395 మంది మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఘాన్సీరాం నాయక్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, షబ్బీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

నేరాల కట్టడిలో సీసీ కెమెరాలు కీలకం

మక్తల్, జూలై 15: సీసీ కెమెరాల నిఘా ఎంతో ముఖ్యమైనదని డీఎస్పీ లింగయ్య అన్నారు. మంతన్‌గౌడ్‌లో ఏర్పాటు చేసిన 12సీసీకెమెరాలను సోమవారం రాత్రి డీఎస్పీ లింగయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వనజాంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, ఉన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో వృద్ధి

భూత్పూర్, జూలై 15 : మహిళలు స్వయంఉపాధితో ఎదగాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం 8వ వార్డు కౌన్సిలర్ తైసీన్‌ఫాతిమా బేగం సొంత ఖర్చులతో కు